# పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలి






శుక్రవారం 5 జూన్ 2026 పేజీలు : 10



## రోడ్లపై ధాన్యం బస్తాలు..

# మిల్లుల వద్ద నిలిచిన లారీలు

- అందోలు రైతుల గోడు ఎవరు వినాలి
- కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపులో తీవ్ర జాప్యం
- మిల్లుల వద్ద రోజుల తరబడి నిలిచిపోతున్న వాహనాలు
- అకాల వర్షాల భయంతో రైతుల ఆందోళన
- కళ్లముందే పంట ఉన్నా చేతికి అందని ఫలితం

# హత్నూర పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



హత్నూర పోలీసు స్టేషన్‌ను గురువారం నాడు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని, అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# రోడ్లపై ధాన్యం బస్తాలు.. మిల్లుల వద్ద నిలిచిన లారీలు..

## అందోలు రైతుల గోడు ఎవరు వినాలి
## కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపులో తీవ్ర జాప్యం
## మిల్లుల వద్ద రోజుల తరబడి నిలిచిపోతున్న వాహనాలు
## అకాల వర్షాల భయంతో రైతుల ఆందోళన
## కళ్లముందే పంట ఉన్నా చేతికి అందని ఫలితం





**అందోలు, జూన్ 4 (ప్రజా జ్యోతి):** అందోలు నియోజకవర్గ పరిధిలో రైతుల కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నెలల తరబడి శ్రమించి పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినా, తరలింపు ప్రక్రియలో జరుగుతున్న జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల పక్కనే వరుసగా పేరుకుపోయిన ధాన్యం బస్తాలు, మిల్లుల వద్ద అన్లోడింగ్ కోసం రోజుల తరబడి నిలిచిపోయిన లారీలు రైతుల దుస్థితికి నిదర్శనంగా మారాయి. కొనుగోలు కేంద్రాల్లో తూకం పూర్తయిన ధాన్యం బస్తాలు ఇంకా రోడ్లపైనే ఉండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు మిల్లులకు చేరిన వాహనాలు కూడా అన్లోడింగ్ కాకపోవడంతో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో డ్రైవర్లు, రైతులు ఎండలోనే పడిగాపులు కాస్తూ అవస్థలు పడుతున్నారు. ఇటీవల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతుల ఆందోళన మరింత పెరిగింది. రోడ్లపై నిల్వ ఉంచిన ధాన్యం తడిస్తే నాణ్యత దెబ్బతిని భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. ఒకవైపు అప్పులు, మరోవైపు పంట ఖర్చులతో సతమతమవుతున్న రైతులకు ఈ జాప్యాలు మరింత భారంగా మారాయి. ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ధాన్యం మిల్లులకు చేరిన తర్వాత కూడా వేగంగా అన్లోడింగ్ చేయకపోవడం వల్ల వాహనాలు రోజుల తరబడి నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన ప్రతి గింజ వెనుక వారి చెమట, శ్రమ, అప్పులు దాగి ఉంటాయని గుర్తించి అధికారులు వెంటనే స్పందించాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లుల వరకు ధాన్యం తరలింపు, అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి రైతుల ఇబ్బందులకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 'పంట పండించడం ఒక కష్టం అయితే… పండించిన పంటను సురక్షితంగా విక్రయించడం మరో పెద్ద కష్టంగా మారింది'అనే మాట ప్రస్తుతం అందోలు రైతుల పరిస్థితిని ప్రతిబింబిస్తోంది.

# ఏడో తరగతి విద్యార్థిని కలం నుంచి పుట్టిన "ది జర్నీ ఆఫ్ జాయ్"

**- చిన్న వయసులోనే రచయిత్రిగా గుర్తింపు పొందిన లాస్య ప్రియ**

**- జాతీయ స్థాయిలో 'హానర్ రోల్ సర్టిఫికేట్' అందజేసిన బ్రిబుక్స్**



BriBooks

HONOUR ROLL CERTIFICATE

THIS IS TO CERTIFY THAT

LASYA PRIYA

HAS PUBLISHED A BOOK


THE JOURNEY OF JOY

& HAS WON THE HONOUR ROLL CERTIFICATE

SUMMER BOOK WRITING FESTIVAL India 2026

15/05/2026

NDTV EducationWorld BW BUSINESSWORLD Discovery




**అందోల్, ప్రజాజ్యోతి:** చిన్న వయసులోనే సాహిత్య రంగంలో తన ప్రతిభను చాటుకుంటూ ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని లాస్య ప్రియ అరుదైన గుర్తింపును సొంతం చేసుకుంది. అందోల్ మండలం మన్సాన్ పల్లి గ్రామానికి చెందిన మల్లేశం దంపతులు కూతురు లాస్య ప్రియ సంగారెడ్డి లోని ఓ ప్రైవేట్ పాఠశాలలలో విద్యా బుద్ధులు నేర్చుకుంటున్న ఆమె రచించిన "ది జర్నీ ఆఫ్ జాయ్" (ఠ్రవ జీశీబతీఅవవ శీట జీశీఎ) పుస్తకం జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకోవడంతో పాటు ప్రముఖ ప్రచురణ సంస్థ బ్రిబుక్స్ (దీతీఅదీశీశీఎం) నుంచి ప్రతిష్ఠాత్మకమైన "హానర్ రోల్ సర్టిఫికేట్"ను అందుకుంది. పిల్లల్లో సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన సమ్మర్ బుక్ రైటింగ్ ఫెస్టివల్--2026లో పాల్గొన్న లాస్య ప్రియ, తన ఆలోచనలు, అనుభూతులు, జీవిత విలువలను ప్రతిబింబించేలా "ది జర్నీ ఆఫ్ జాయ్" పుస్తకాన్ని రచించింది. ఆమె రచనలోని భావ వ్యక్తీకరణ, కథన శైలి, సానుకూల సందేశం న్యాయనిర్ణేతలను ఆకట్టుకోవడంతో ఈ ప్రత్యేక గౌరవం దక్కింది. సాధారణంగా ఈ వయసులో విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితమవుతుంటే, లాస్య ప్రియ రచయిత్రిగా ఎదిగి పుస్తకం ప్రచురించడం విశేషమని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తికి ఆమె ఒక ఆదర్శంగా నిలిచిందని పేర్కొంటున్నారు. లాస్య ప్రియ సాధించిన ఈ ఘనత పాఠశాలకు, కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా ప్రాంతానికే గర్వకారణంగా మారింది. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ రచనలు చేసి తెలుగు సాహిత్యంతో పాటు జాతీయ స్థాయిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందాలని పలువురు ఆకాంక్షించారు.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత: ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అనురాధ



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 4:** ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా పెరగడంతో మనుషులతో పాటు వన్యప్రాణులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, సమస్త ప్రాణికోటి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణకు కట్టుబడి చెట్లను నాటాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అనురాధ పిలుపునిచ్చారు. గురువారం జెడ్పీహెచ్ఎస్ నారాయ ణఖేడ్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై అవగాహన పెంపొందించుకోవడం అవసరమని, చెట్ల పెంపకం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మన్మధ్ కిషోర్, ఉపాధ్యాయులు యాదగిరి, చంద్రశేఖర్ ఆచార్య, దేవ్‌సింగ్, గురునాథ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కృష్ణ గౌడ్, సంజీవ్, వనజ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ వ్యాపార లైసెన్సుల సమస్యకు పరిష్కారం

**దరఖాస్తు చేసుకోవాలని వ్యాపారులకు పురపాలక సంఘం సూచన**



**అందోల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):** అందోల్–జోగిపేట పురపాలక సంఘ పరిధిలోని వృత్తి, వ్యాపార సంస్థల లైసెన్సుల నమోదులో తలెత్తిన డబుల్ ఎంట్రీల సమస్యను పరిష్కరించేందుకు పురపాలక సంఘం చర్యలు చేపట్టింది. ఒకే వ్యాపారం లేదా వృత్తికి సంబంధించి రెండు లైసెన్సులు నమోదైన వారు పురపాలక కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపారుల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత లైసెన్సుల వివరాలను వెరిఫై చేసిన అనంతరం డబుల్‌గా నమోదైన లైసెన్సుల్లో ఒకదానిని తొలగించే ప్రక్రియ చేపడతామని పేర్కొన్నారు. దీంతో వ్యాపా రులపై అనవసర భారం తగ్గడంతో పాటు పురపాలక రికార్డులు కూడా కచ్చితత్వాన్ని సంతరించుకుంటాయని అధికారులు భావిస్తున్నారు. పురపాలక పరిధిలోని వ్యాపారులు తమ లైసెన్సుల వివరాలను ఒకసారి పరిశీలించుకుని, ఒకటి కంటే ఎక్కువ లైసెన్సులు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే పురపాలక కార్యా లయాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా లైసెన్సుల నిర్వహణలో పారదర్శకత, సమర్థత పెరుగుతుందని తెలిపారు.

# గ్రామానికి వెళ్ళండి

**మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి**

**30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నాం**

**మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ MRPS జిల్లా అధ్యక్షులు సంగారెడ్డిలి**



**హత్నూర 4 జూన్ (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని పన్యాల గ్రామంలో మాదిగ విద్యార్థులతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చుట్టాకుల సాయిలు మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ గో టు విలేజ్ మాదిగ విద్యార్థుల విద్య ఉద్యోగ రంగాలలో ఎస్సి వర్గీకరణ ఫలాలు పొంది అభివృద్ధిలోకి రావాలని టెన్త్ ఇంటర్ డ్రాప్ ఔట్లు తగ్గాలని ఉన్నత విద్య చదువుకోవాలని ఉద్యోగ అవకాశాలు పెంపొందించుకోవాలని, వర్గీకరణ సాధించిన తర్వాత మన వాటా మనకు సాధించుకున్నాం కాబట్టి మాదిగ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని విద్యా ఉద్యోగ రంగాలతో పాటు ఆర్థికంగా అభివృద్ధి లోకి రావాలని కోరడం జరిగింది,అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి అడుగుజాడల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమం లో భాగస్వాములు కావాలని రాజ్యాధికారానికి యుద్ధానికి సిద్ధం కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంధగల్ల వీరయ్య మాదిగ MSP జిల్లా గౌరవ అధ్యక్షులు, నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ MRPS జిల్లా అధికార ప్రతినిధి, పవన్ మాదిగ, MRPS నాయకులు, కుంటనోళ్ల శంకర్ మాదిగ బాలకృష్ణ లక్ష్మీనారి మాదిగ లక్ష్మణ్ మాదిగ మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.

## హత్నూర పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

స్టేషన్ ఆవరణ, రికార్డులు, సిబ్బంది బ్యారెక్స్ పరిశీలన

ప్రతి రికార్డును ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి

సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి

జిల్లా సురక్ష ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్







**ఫోటో ఉంది**

**హత్నూర 4జూన్ (ప్రజాజ్యోతి)** హత్నూర పోలీసు స్టేషన్‌ను గురువారం నాడు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని,అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ఉండాలని అన్నారు. తరచూ వాహనాల తనిఖీలు, నాకాబందీ వంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అనుమానిత వ్యక్తులు,వాహనాలపై నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు కేడీలు,అనుమానిత వ్యక్తుల వివరాలు ప్రతి సిబ్బందికి తెలుసుకొని ఉండాలని, పగలు-రాత్రి బీట్‌లలో క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఆన్‌లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని.

## కోనాపూర్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శివకుమార్ గౌడ్ తండ్రి ఆంజనేయులు గౌడ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కోనాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ కోక సుశీల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులను కూడా కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మర ణాలకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట సదాశివపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, కార్యదర్శి అరిపోద్దిన్, కోనాపూర్ గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శివకుమార్, సంగమేశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్, నాయకులు మనోహర్, అంజయ్య, మల్లేశం, సిద్దన్న, యాసత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచన. జగన్మో హన్ రెడ్డి ఉపాధ్యాయుడు



**కల్హే ర్.4.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నుండి నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హేర్ మండలం అలీఖాన్పల్లి గ్రామంలో గురువారం కృష్ణాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు జరిగే చోట వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు బాగున్నాయని వివరించారు. హెచ్‌ఎం జగన్మోహన్ రెడ్డి, నవీన్ రెడ్డి ఉన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు టైలరింగ్ శిక్షణే మార్గం

**నేరడిగుంట శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ సాయి కిరణ్**



**అందోల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):** గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలనే లక్ష్యంతో నేరడిగుంట గ్రామంలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణ కేంద్రం మహిళల్లో కొత్త ఆశలను నింపుతోంది. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ సాయి కిరణ్ గురువారం శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ శిక్షణ పొందుతున్న మహిళలతో మమేక మయ్యారు. టైలరింగ్, కుట్లు, అల్లికల విభాగాల్లో శిక్షణ పొందు తున్న మహిళలతో మాట్లాడిన సర్పంచ్, వారు నేర్చుకుంటున్న నైపుణ్యాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. మహిళలు తమ ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఇటువంటి నైపుణ్యాలను అభ్యసించడం ద్వారా కుటుంబ ఆదాయానికి తోడ్పడటమే కాకుండా స్వయం ఉపాధి అవకాశాలను కూడా అందిపుచ్చుకోవచ్చని ఆయన సూచించారు. ప్రత్యేకించి యువతులు, గృహిణులు ముందుకు వచ్చి టైలరింగ్ వంటి ఉపాధి ప్రధానమైన కోర్సుల్లో చేరాలని పిలుపునిచ్చారు. నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, చేతివృత్తులను నేర్చుకోవడం ద్వారా మహిళలు ఆత్మవిశ్వాసంతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా సాధించగలరని పేర్కొన్నారు. మహిళా అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది అని, ప్రతి మహిళ తన ప్రతిభను వెలికితీసుకొని సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామంలోని మరింత మంది మహిళలు ఈ శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రం నిర్వాహకులు, శిక్షణ పొందుతున్న మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేశారు. మహిళా సాధికారత దిశగా నేరడి గుంటలో జరుగుతున్న ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తోందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## నారాయణఖేడ్ నూతన తహసీల్దార్‌కు సన్మానం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 4:** నారాయ ణఖేడ్ మండలా నికి నూతన ఇం చార్జి తహసీల్దార్‌గా బాధ్య తలు స్వీక రించిన రాజు పాటిల్‌ను తుర్కపల్లి గ్రామ సర్పంచ్ మల్కారెడ్డి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సన్మా నించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతాప్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి రాజు పాటిల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి గ్రామానికి చెందిన పలు వురు గ్రామస్తులు పాల్గొని నూతన అభినందనలు తెలియజేశారు.

## మునిపల్లి మరియు కంకోల్ పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి






**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :జూన్ 4:** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతా యుతంగా పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారు. గురువారం నాడు మునిపల్లి మరియు కంకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి తెలుసు కున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు. ఆయా ఆరోగ్య కేంద్రాలను అందుబాటులో ఉన్న మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, గడువు ముగి సిన (ఎక్స్‌పైరీ) మందులు ఎట్టి పరిస్థి తుల్లోనూ నిల్వ ఉంచరాదని ఆదేశిం చారు. రోగులకు అవసరమైన మం దులను ఉచితంగా, సకాలంలో అందించ చాలని, వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రద ర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరిం చారు. వైద్యులు సిబ్బంది సమ యం పాలన పాటించాలని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు. మధ్యా హ్నం జనీనా కార్యా లయంలో వైద్య అధికారుల మీటింగ్ లో ప్రజలకు అందిస్తున్న కార్యక్రమాలను గురిం చి రివ్యూ చేశారు. అధికారులు అందరూ క్షేత్రస్థా యిలో ఉండి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించి వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. ఇట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తరఫున జిల్లా మాస్ మీడియా అధికారి సంగారెడ్డి

## సంగారెడ్డిలో 'జెండా పండుగ'ను విజయవంతం చేయాలి: టీఆర్ఎస్ నాయకుల పిలుపు

**జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేయనున్న కల్వకుంట్ల కవిత**

**7వ తేదీ ఉదయం 11 గంటలకు పిఎస్ఆర్ గార్డెన్ నుండి భారీ ర్యాలీ**

**జెండా పండుగ ఇంచార్జ్ కులాబ్ గుర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే 'జెండా పండుగ'ను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాల్లో భాగంగా పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున తరలివస్తున్నట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, 'పాంచజన్యం' సిద్ధాంతంతో పార్టీ ప్రజల్లోకి దూసుకుపోతోందని నాయకులు స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలో యువత భాగస్వామ్యంతో పార్టీ మరింత పుంజుకుంటోందని ధీమా వ్యక్తం చేశారు.

**తెలంగాణ తల్లి విగ్రహానికి కవిత పూలమాలలు**

జెండా పండుగ ఉత్సవాల్లో భాగంగా టీఆర్ఎస్ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత జిల్లా కేంద్రానికి విచ్చేసి, అక్కడ ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించనున్నారు.

**ఉదయం 11 గంటలకు భారీ ర్యాలీ**

ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను జెండా పండుగ ఇంచార్జ్ కులాబ్ గుర్ దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఏడవ తేదీ రోజు ఉదయం 11:00 గంటలకు స్థానిక పిఎస్ఆర్ (పిఎస్ఆర్) గార్డెన్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమవుతుంది. ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగుతూ తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకుంటుంది. ఈ జెండా పండుగ ఉత్సవాల నిర్వహణకు గానూ జిల్లా ఇంచార్జులుగా ఎం. బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈ సన్నాహక సమావేశంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరుణాకర్, పార్టీ ప్రముఖులు కృష్ణమోహన్, నవీన్, కృష్ణ రెడ్డి, సుధాకర్, నితిన్ కుమార్, సాయికాంత్ లతో పాటు కేడీఆర్ యువసేన అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొని, కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# కల్హే ర్ లో ప్రత్యేక గ్రామసభ తీర్మానం.. సబ్సిడీ పంటలపై పండించే విధానం






**ప్రకృతి విపత్తులపై అవగాహన..! ప్రత్యేక అధికారి అనిల్**

**కల్హే ర్.4.జూన్. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లా లోని మండలం కేంద్రంలో.కల్హే ర్ గ్రామ సర్పంచ్ శ్రీ కోడి గంగారం అధ్యక్షతన, ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రత్యేక అధికారి శ్రీ అనిల్ కుమార్, తహసీల్దార్ శ్రీ శివ శ్రీనివాస్, ఏడీఏ శ్రీ నూతన ప్రసాద్, ఎస్‌హెచ్ఓ శ్రీ రవి గౌడ్.ఏ. ఓ ఏ. కృష్ణవేణి. వెంకటేశం. కే మరియు ఉపసర్పంచ్. పి. మహేష్. వార్డు సభ్యులు గ్రామ ప్రజల సమక్షంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించబడినది. కల్హే ర్. సర్పంచ్ కోడి గంగారాం మాట్లాడుతూ స్థానిక రైతులకు వ్యవసాయ అధికారుల ద్వారా పూర్తి సహాయ సహకారం చేయడానికి ముందుకు రావాలని. మంచి రకమైన వరి విత్తనాలు. దాదాపు 20 శాతం పత్తి రైతులకు కూడా పక్కనున్న మహారాష్ట్ర కర్ణాటక నుంచి పత్తి విత్తనాలు నాటుకోవడం జరుగుతుంది వాటిపై నిగా ఉంచి వారు నాటే విత్తనాలు నిజమైన నాణ్యమైన విత్తనాలను పరిశీలి ంచి నవీన్ నాసిరకమా లేక విత్తనాలని పరిశీలించి అను ఉన్నాయా లేదా పరిశీలించి రైతులకు వివరించాలి అలాగే మండల పరిధిలో నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉండేటట్లు చూడాలని. జొన్నలు సజ్జలు నువ్వులు మొక్కజొన్నలు . పెసరి.మినుములు. తొగ్గరి. విత్తనములు. సబ్సిడీ పంటలు యొక్క విత్తనాలు దగ్గరిలో నీ వ్యవసాయ దుకాణం సముదాయములలో గాని వ్యవసాయ సొసైటీలలో గాని అందజేయడానికి సహాయ సహకారం అంది కోరారు..వ్యవసాయానికి మూల ఆధారం విద్యుత్ విద్యుత్ సౌకర్యాన్ని మెరుగుపరచడానికి స్థానిక విద్యుత్ అధికారులు కృషిలో అత్యుత్తమ సేవలు అందిస్తున్నారు కానీ ట్రాన్స్ఫర్లు ఉన్నచోట కొన్ని నూతన ట్రాన్స్ఫారంలో బిగించి విద్యుత్ యొక్క సరఫరాను మెరుగుపరచడానికి సహకరించగలరని మనవి.. స్థానిక తహసిల్దార్ మాట్లాడుతూ ప్రత్యేక వ్యవసాయ రైతుకు గాని ఎవరికైనా ఎటువంటి అత్యవసర పరిస్థితిలో . కుల దృవీకరణ పత్రము. ఇన్కమ్ సర్టిఫికెట్. కొత్త రేషన్ కార్డులో పేర్ల నమోదు మరియు తొలగించే కలిగిన వారి యొక్క అర్హతను బట్టి వారికి సర్టిఫికెట్. అందించడానికి రెవెన్యూ సిబ్బంది సిద్ధంగా ఉన్నాం. ఎవరైనా కుంటలను గాని అసైన్మెంట్ భూములను గాని కబ్జా చేసినచో అట్టివాటిపై నిఘా ఉంచినామని అలాగే చెరువులు కుంటలు బాగా నిండుతే అందులో లిఫ్ట్ ద్వారా నీటిని తోడే రైతులపై చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయానికి సంబంధించిన పంటల మార్పిడి విధానం, ప్రకృతి విపత్తుల ప్రభావం, పంటల మార్పిడి వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు, రోడ్డు భద్రతలో పాటించాల్సిన జాగ్రత్తలు, పర్యావరణ పరిరక్షణ, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన తదితర అంశాలపై విస్తృతంగా చర్చించబడినది. చర్చ అనంతరం పై అంశాలపై అవగాహన కల్పిస్తూ, పంటల మార్పిడిని ప్రోత్సహించడం, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం,. 18 సంవత్సరాల నిండని మైనర్ ఎవరైనా సరే వాహనం తో పోలీస్ శాఖ వారికి ద్విచక్ర వాహనంలో నడుపుతున్న వారు దొరుకుతే అట్టివారికి భారత రాజ్యాంగం ప్రకారం శిక్షలు ఉంటాయి.. కావున తల్లి దండ్రులు మైనారిటీ తీరని పిల్లలు ద్విచక్ర వాహనాలు నడిపించడం చట్టరీత్యా నేరం వారికి శిక్ష ఉంది. నడిపించడానికి ఇవ్వకూడదు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే దానికి బాధ్యులు కేవలం మైనర్ పిల్లల తండ్రి దండ్రులు బాధ్యులవుతారు కల్హే ర్. ఎస్ ఐ..ఏ.. రవి గౌడ్. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం మరియు సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థులందరూ సహకరించాలని ఏకగ్రీవంగా తీర్మానించబడినది. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారులు. కల్హే ర్ పంచాయతీ సెక్రెటరీ కృష్ణ చారి తదితర సిబ్బందిలో స్థానిక ప్రజలు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో అభివృద్ధి అంశాలపై చర్చ



**రాయికోడ్ జూన్ 4 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మామిడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.ఎం. షరీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై గ్రామస్థులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలు, సమస్యలను గ్రామ సభల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి అర్హత కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించారు.గ్రామ సభలో వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## MRPS జిల్లా అధ్యక్షులు సంగారెడ్డిలి

ఫోటో ఉంది

**హత్నూర 4 జూన్ (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని పన్యాల గ్రామంలో మాదిగ విద్యార్థులతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చుట్టాకుల సాయిలు మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ గో టు విలేజ్ మాదిగ విద్యార్థుల విద్య ఉద్యోగ రంగాలలో ఎస్సి వర్గీకరణ ఫలాలు పొంది అభివృద్ధిలోకి రావాలని టెన్త్ ఇంటర్ డ్రాప్ ఔట్లు తగ్గాలని ఉన్నత విద్య చదువుకోవాలని ఉద్యోగ అవకాశాలు పెంపొందించుకోవాలని, వర్గీకరణ సాధించిన తర్వాత మన వాటా మనకు సాధించుకున్నాం కాబట్టి మాదిగ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని విద్యా ఉద్యోగ రంగాలతో పాటు ఆర్థికంగా అభివృద్ధి లోకి రావాలని కోరడం జరిగింది,అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి అడుగుజాడల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమం లో భాగస్వాములు కావాలని రాజ్యాధికారానికి యుద్ధానికి సిద్ధం కావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో
గంధగల్ల వీరయ్య మాదిగ MSP జిల్లా గౌరవ అధ్యక్షులు, నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ MRPS జిల్లా అధికార ప్రతినిధి,
పవన్ మాదిగ, MRPS..

## పంటల మార్పిడి చేయండి: సబ్సిడీ పంటలు పండించండి అధిక లాభాలు పొందండి .ఎంపీవో. కృష్ణ కుమార్



**కల్హే ర్. 4.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారా యణఖేడ్ నియో జకవర్గం మండల కేంద్రం కల్హే ర్ లోని బీబీపేట్ గ్రా మంలో గురువారం గ్రామసభ నిర్వహిం చారు. మండల పంచా యతీ అధికారి (ఎంపీ వో) కృష్ణ కుమార్ గ్రామ స్థులను ఉద్దేశిం చి మాట్లా డారు. వ్యవసా యం లో అధిక లాభాల కోసం రైతులు సాంప్ర దాయ పంటలకు భిన్నంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే కరువు నివారణ చర్యలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది ఎప్పుడు ఎల్లప్పుడూ వ్యవసాయ అధికారి శాఖ సహా య సూచనలు సలహాలు పాటిస్తూ అధిక దిగుబడులు పొందగలరని అధికారులు సూచిస్తున్నారు.


# దళిత విలేకరిపై దాడి చేసిన ఉపాధ్యాయుడిని విధుల నుంచి తొలగించాలి: డీఈఓకు వినతి



**సంగారెడ్డి ప్రతినిధి, ప్రజాజ్యోతి జూన్ 4:** మాయికోడ్ గ్రామానికి చెందిన విలేకరి దండు రాములుపై కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎం. మహేష్ కుమార్‌ను విధుల నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో దండు రాములు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై కథనాలు రాస్తున్న క్రమంలో మార్చి 17న అతిమ్యాల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు జీవన్ రాథోడ్ ఆహ్వానం మేరకు పాఠశాలకు వెళ్లగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఎం. మహేష్ కుమార్ తనను అడ్డుకొని అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. పాఠశాలకు ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించడమే కాకుండా, కులం పేరుతో దూషించారని, తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులను రెచ్చగొట్టి గ్రామపంచాయతీ కార్యాలయానికి తీసుకెళ్లి క్షమాపణ చెప్పాలని ఒత్తిడి తెచ్చారని తెలిపారు. అక్కడ కూడా ఉపాధ్యాయులు మరియు కొందరు గ్రామస్తులు బెదిరింపులకు పాల్పడి తనపై దాడి చేశారని, ఈ ఘటనలను వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసి అవమానించారని ఆరోపించారు. తన మొబైల్ ఫోన్‌ను లాక్కోవడం, వాహనాన్ని ధ్వంసం చేయడం వంటి చర్యలకు కూడా పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన నేపథ్యంలో ప్రధాన నిందితుడు మహేష్ కుమార్‌తో పాటు సహకరించిన ఉపాధ్యాయులు శివకుమార్, ప్రవీణ్ తదితరులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఈఓను కోరినట్లు తెలిపారు. విలేకరుల భద్రత, దళితుల గౌరవ పరిరక్షణ కోసం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని దండు రాములు వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రత్యేక గ్రామసభలు





OFFICE OF THE MANDAL PRAJA PARISHAD:ANDOLE- DISTRICT: SANGAREDDY
Statement showing the Details of Special Gramasabhas of Andole Mandal

| Sl NO | Name of the Gram Panchayat | Name Of the Panchayat Secretary | Mobile Number Number | Date | Time | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | Almaipet | MD Nissar Hussain | 9492734730 | 04.06.2026 | 09:00 AM | |
| 2 | Chandampet | T Manjula | 9849022110 | 04.06.2026 | 09:00 AM | |
| 3 | Kichanapalle | Kuruma Ramulu | 6301357252 | 04.06.2026 | 09:00 AM | |
| 4 | Kodekal | B Prathap Singh | 8639136425 | 04.06.2026 | 09:00 AM | |
| 5 | Kondareddypally | Dhanalaxmi P | 7799442363 | 04.06.2026 | 09:00 AM | |
| 6 | Pothareddipalle | Matam Sravani | 7989039475 | 04.06.2026 | 09:00 AM | |
| 7 | Brahmanapally | Md Khaizer | 6304684499 | 06.06.2026 | 09:00 AM | |
| 8 | Masanpalle | Buchi babu T | 7799561169 | 06.06.2026 | 09:00 AM | |
| 9 | Neredigunta | B Prathap Singh | 8639136425 | 06.06.2026 | 09:00 AM | |
| 10 | Ramsanpalle | Kuruma Ramulu | 6301357252 | 06.06.2026 | 09:00 AM | |
| 11 | Saibanpet | D Naveen Reddy | 9502231913 | 06.06.2026 | 09:00 AM | |
| 12 | Sangupet | Leelasai Eshwari | 7674980260 | 06.06.2026 | 09:00 AM | |
| 13 | Aksanpalle | M Sangameshwar | 9494820217 | 08.06.2026 | 09:00 AM | |
| 14 | Kansanpally | M Nagaraju | 9951753873 | 08.06.2026 | 09:00 AM | |
| 15 | KondareddypallyThanda | Ch Surekha | 9505732558 | 08.06.2026 | 09:00 AM | |
| 16 | Mansanpalle | B Vinith Kumar | 9908919415 | 08.06.2026 | 09:00 AM | |
| 17 | Nadlapur | Raghuveer | 8340885895 | 08.06.2026 | 09:00 AM | |
| 18 | Posanipet | Shajahan Begum | 7671961770 | 08.06.2026 | 09:00 AM | |
| 19 | Tadamanoor | Ch Pavan kumar | 9676450131 | 08.06.2026 | 09:00 AM | |
| 20 | AnnaSagar | Sayed Ahmad | 9959605156 | 10.06.2026 | 09:00 AM | |
| 21 | Chintakunta | B Vinith Kumar | 9908919415 | 10.06.2026 | 09:00 AM | |
| 22 | Dakoor | J.Janardhan Reddy | 6281939647 | 10.06.2026 | 09:00 AM | |
| 23 | Rollapahad | Ch Narayana | 9908993273 | 10.06.2026 | 09:00 AM | |
| 24 | Talelma | Ashalatha | 9346068799 | 10.06.2026 | 09:00 AM | |
| 25 | Yerraram | Narasimha Goud | 8985555589 | 10.06.2026 | 09:00 AM | |

Mandal Parishad Development Officer
MPP Andole-District Sangareddy

**-వర్షాకాల సన్నద్ధత, పారిశుద్ధ్యం, తాగునీరు, వనమహోత్సవంపై విస్తృత చర్చ**

**అందోల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అందోల్ మండలంలోని పోతిరెడ్డిపల్లి, కిచ్చన్నపల్లి, చందంపేట్, కొండారెడ్డిపల్లి, కోడేకల్, అల్మాయిపేట్ గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, వర్షాకాల సన్నద్ధతపై గ్రామస్థులతో కలిసి అధికారులు చర్చించారు. అల్మాయిపేట్ గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు మండల ప్రత్యేక అధికారి అలీమ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు (ఏడీఏ) రమాదేవి, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఎంపీవో రవీందర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినయ్ చౌహాన్, వ్యవసాయ అధికారి శ్రీహరి తదితర అధికారులు హాజరయ్యారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సభలో రాబోయే వర్షాకాలంలో చేపట్టాల్సిన పారిశుద్ధ్య చర్యలు, దోమలు మరియు సీజనల్ వ్యాధుల నివారణ, తాగునీటి సరఫరా మెరుగుదల, గ్రామాల్లో పరిశుభ్రత నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విస్తృతంగా మొక్కలు నాటే కార్యాచరణపై అవగాహన కల్పించారు. 2026 సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల అమలుపై గ్రామస్థులకు వివరించి, తడి-పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించడం వంటి అంశాలను అధికారులు వివరించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, గ్రామాల సమగ్రాభివృద్ధికి గ్రామసభలు వేదికగా నిలుస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు కూడా గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వ చర్యలకు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పిడుగు పడి రెండు పాడి గేదెలు మృతి

**-- రైతుకు రూ. 2 లక్షల నష్టం**



**కల్హేర్ (జూన్ 4, ప్రజాజ్యోతి):** నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలో గురువారం పిడుగుపాటుతో రెండు పాడి గేదెలు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బెస్త విట్టల్ తన గేదెలను ప్రతిరోజు మాదిరిగానే పొలంలో మేపడానికి తీసుకెళ్లిన సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారి గాలిదుమారం, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో పిడుగు పడడంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు. ప్రతి గేదె విలువ సుమారు రూ. ఒక లక్ష వరకు ఉంటుందని, మొత్తం రూ. రెండు లక్షల మేర నష్టం జరిగినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, స్థానిక అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ రక్షణ

**డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి పృథ్వి**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** వన సంరక్షణ, విస్తృతంగా మొక్కల




పెంపకంతోనే పర్యావరణాన్ని కాపాడుకోగలమని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి పృథ్వి ఉద్ఘాటించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మితిమీరిన కాలుష్యం కారణంగా వాతావరణ సమతుల్యత లోపించి, భానుడి భగభగలు, అకాల వర్షాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి సంపదను రక్షించి భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ శివకుమార్, అటవీ శాఖ అధికారులు సాయిరాం, రాజమణి, ఎన్ఎస్ఎస్ అధికారులు సురేష్ కుమార్, అధ్యాపకులు హేమంత్ కుమార్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) వానాకాలం సాగు నేపథ్యంలో మండలంలోని రైతాంగానికి రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారిణి దీపిక ఒక ప్రకటనలో తెలిపారు. జనుము 40 కిలోల బస్తా ధర 3,110 కాగా, జీలుగ 30 కిలోల బస్తా ధర 2,452లుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. బస్తా విత్తనాలు రెండున్నర ఎకరాల సాగుకు సరిపోతాయని, కావలసిన రైతులు పట్టాదారు పాస్‌బుక్, గుర్తింపు కార్డుతో వచ్చి కొనుగోలు చేయవచ్చని సూచించారు. భూసార పెంపునకు మేలుచేసే జిప్సంపై ఏకంగా 90 శాతం భారీ రాయితీ కల్పిస్తున్నట్లు ఏఓ తెలిపారు. మెట్రిక్ టన్ను జిప్సం ధర 534 మాత్రమేనని, ఎకరానికి అర టన్ను చొప్పున వాడుకోవచ్చని వివరించారు. ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ వికాసానికి గ్రామసభలే దిక్సూచి

అచ్చంపేట సర్పంచ్ నీరుడి తులశమ్మ భిక్షపతి



నర్సాపూర్ (ప్రజా జ్యోతి) గ్రామీణ వికాసానికి, సానిక సమస్యల రిష్కారానికి గ్రామ సభలే దిక్సూచి అని అచ్చంపేట సర్పంచ్ నీరుడి తులశమ్మ భిక్షపతి పేర్కొన్నారు. మండల పరిధిలోని అచ్చంపేటలో గురువారం ఆమె అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాతో పాటు అటవీ సంరక్షణపై గ్రామస్థులతో కలిసి విస్తృతంగా చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. అనంతరం ఊరి ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని సభలో పాల్గొన్న వారంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సహాయ పక్షపాత అధికారి ఏపీఓ అంజిరెడ్డి, ఉప అటవీ క్షేత్రాధికారి సిద్ధం సింగ్, గ్రామ కార్యదర్శి శ్రావణి సింధుజ, ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు ప్రవీణ్, ఆంజనేయులు, కృష్ణ, లక్ష్మి, నర్సమ్మ, పార్వతమ్మ, ఏఈఓ దుర్గ ప్రసాద్, పోలీస్ సిబ్బంది మోహన్, యాదగిరి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ప్రజాపాలన వార్డు సభలు షూరు!

తొలిరోజు సమస్యల గుర్తింపు.. ప్రగతి ప్రణాళికపై చర్చ

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) పురపాలక సంఘం పరిధిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక వార్డు సభలు గురువారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కమిషనర్ సాయికుమార్ ఆధ్వర్యంలో తొలిరోజు 1, 2, 5 వార్డుల్లో ఈ సభలు నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పురపాలక సంఘం ద్వారా అందుతున్న సేవలను ప్రజలకు వివరించడంతో పాటు, సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 10వ తేదీ వరకు పురపాలక పరిధిలోని అన్ని వార్డుల్లో దశలవారీగా సభలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మినీకే నరసమ్మ, అంతారం సుధీర్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలి





గ్రామాభివృద్ధి కోసం ప్రజలతో కలిసి అధికారుల కార్యాచరణ

చెత్త నిర్వహణ నుంచి విద్యాభివృద్ధి వరకు కీలక అంశాలపై చర్చ

గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 04:** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ మధు ముఖ్య అతిథిగా హాజరై గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, తడి-పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం, పరిశుభ్రమైన తాగునీటి సరఫరా, సేంద్రియ ఎరువుల తయారీ, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన గ్రామ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని సూచించారు. అలాగే గ్రామానికి ప్రీ-ప్రైమరీ పాఠశాల మంజూరుకావడం శుభపరిణామమని పేర్కొంటూ, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు కృష్ణ, తిరుపతి, కృష్ణ ముదిరాజ్, వేణు, రేఖ, అంగన్‌వాడీ టీచర్లు లావణ్య, స్వర్ణలత, ఆశా వర్కర్ ఇందిరా, మేకిన్ యువత, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడపగడపకు బడిబాట బంగారు భవిష్యత్తుకు బాట

## ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచుతున్న అద్భుత ఫలితాలు

## ప్రభుత్వ బడే మీ పిల్లల భవిష్యత్తు





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 04:** వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఎల్కపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే హరి బడిబాట కరపత్రాలను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన హరి మాట్లాడుతూ, వెల్దుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 21 రకాల విద్యా కిట్లు అందజేయనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలలకు పంపించే బదులు, అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది, విద్యార్థి కేంద్రిత బోధన అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రతి విద్యార్థి విద్యా, వ్యక్తిత్వ వికాసానికి తమ పాఠశాల కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామసభలో పాల్గొన్న తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, సర్పంచ్ కాణికే పావని శివలింగం, ఉపసర్పంచ్ ఎంచర్ల పవన్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వీరేందర్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం







జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 04:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని శంకరంపేట ఆర్ మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హాజరై గ్రామస్థులతో సమావేశ మయ్యారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి , హార్టికల్చర్ అధికారి,ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు.ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్--2026ను గ్రామ పంచా యతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ , ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేరు చేసి గ్రామపంచాయ తీకి అందించాలని ప్రజలకు సూచించారు. గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (SIR-2026), పంటల మార్పిడి, బడిబాట కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ తదిత ర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కోరారు. రైతులు సంప్రదా య పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకొని ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతిపాదన లు పంపాలని అధికారుల కు ఆదేశించారు. గ్రామాభి వృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, స్వచ్ఛత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ గ్రామ సభలో గ్రామీణా భివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, వ్యవసాయ అధికారి దేవకుమార్ , హార్టికల్చర్ అధికారి ప్రతాప్ సింగ్ ,సర్పంచ్ సంతోష నవీన్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, స్వచ్ఛత పోస్టర్లను ఆవిష్కరించారు.

## రైతులు అధైర్య పడొద్దు ధాన్యం చివరి గింజ వరకూ కొంటాం

**71,327 మంది రైతుల నుంచి 3,50,620.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 57,496 మంది రైతుల లకు రూపాయలు 616.93 కోట్ల రూపాయల చెల్లింపులు**

**200 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 04:** రైతులు అధైర్య పడొద్దని ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ నుంచి అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడొద్దు అన్నారు.ఇప్పటి వరకు 71,327 మంది రైతుల నుంచి 3,50,620.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 57,496 మంది రైతుల లకు రూపాయలు 616.93 కోట్ల రూపా యలచెల్లింపులు జరిగాయన్నారు. 200 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొను గోళ్లు పూర్తి చేసి కేంద్రాలను మూసివేయడం జరి గిందనీ, ధాన్యం కొనుగోలు పూర్తి అయిన కేంద్రాల్లోని హమాలి , లారీలను ధాన్యం పూర్తి కానీ కేంద్రాలకు తరలించి వేగంగా అన్లోడింగ్ జరపాలన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ అధికారి దేవకు మార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీని వాస రావు, జిల్లా పౌరసరఫ రాల శాఖ అధికారి నిత్యానంద తదితరులు పాల్గొన్నా రు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు

వ్యవసాయ అధికారి రాజేష్

**అల్లాదుర్గం జూన్ 04 (ప్రజాజ్యోతి)** సబ్సిడీ పై పచ్చి రొట్ట ఎరువులు అయిన జీలుగ విత్తనాలు ప్రభుత్వం అందిస్తుంది కావలసిన రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని శుక్రవారం రైతు వేదిక అల్లాదుర్గం వద్దకు వచ్చి కావలసిన రైతులు తీసుకోవాలని వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 50% సబ్సిడీ పై ప్రభుత్వం 30 కేజీల జీలుగ బస్తాను : 2453/- అందిస్తుంది. ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. ఒక రైతుకి ఒక బస్తా మాత్రమే ఇవ్వబడును అని తెలిపారు

## ఈ వారంలో ఇంటర్ సప్లిమెంటరీ రిజల్ట్స్

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 21వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇక ఈ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ కూడా ముగిసింది. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులకు విద్యాశాఖ కీలక సమాచారం వెల్లడించింది. ఫలితాలను మరో 5 రోజుల్లోనే వెల్లడించనున్నట్లు తెలిపింది. అంటే జూన్ 10వ తేదీలోపు ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు ఇంటర్ బోర్డు విడుదల చేయనుంచి. ఈ మేరకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకనం, స్కానింగ్ ప్రక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రస్తుతం ఫలితాల విడుదలకు సంబంధించిన తుది సాంకేతిక కసరత్తు జరుగుతుంది. వచ్చే వారంలో ఫలితాలు వెల్లడించనున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా మే 12 నుంచి మే 21 వరకు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు గరిష్ట స్థాయిలో మొత్తం 3,98,358 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫలితాలు వెలువడితేగానీ ఎంసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలవదు. దీంతోపాటు డిగ్రీ ప్రవేశాలు, ఇతర ఉన్నత విద్యా అడ్మిషన్ ప్రక్రియలు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఫలితాలను త్వరగా ప్రకటించాలని అధికారులు భావిస్తున్నారు.కాగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,98,358 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. దీంట్లో జనరల్ విభాగంలో మొత్తం 3,69,294 మంది విద్యార్థులు, ఒకేషనల్ విభాగంలో 28,703 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఫస్టియర్ విద్యార్థులు 2,67,141 మంది ఉండగా.. సెకండియర్ నుంచి 1,30,856 మంది విద్యార్థులు ఉన్నారు. అటు ఏపీలో మే 21వ తేది నుంచి మొదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 4వ తేదీతో అంటే నేటితో ముగియనున్నాయి.

## ప్రకాష్ రాజ్‌కు ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ స్ట్రాంగ్ కౌంటర్

**హైదరాబాద్ :** నటుడు ప్రకాష్ రాజ్‌కు ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రీసెంట్‌గా పవన్ కల్యాణ్ తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేస్తామని చెప్పడంపై ప్రకాష్ రాజ్ పరోక్షంగా పోస్ట్ చేయగా దీనికి తనదైన శైలిలో గట్టిగా ఆన్సర్ ఇచ్చారు గణేష్. 'రండి దొర రండి... కానీ వచ్చే ముందు ఉత్తుత్తినే వస్తున్నారా? పొత్తుతో వస్తున్నారా? లేదా సింగిల్‌గా వస్తున్నారా? అది చెప్పి రండి. మీరొస్తానంటే మేమొద్దంటామా?' అంటూ పోస్ట్ చేశారు ప్రకాష్ రాజ్.దీనికి బండ్ల గణేష్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రకాష్ రాజ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రతీ దాంట్లో జోక్యం చేసుకునేందుకు మీరెవరు? అని ప్రశ్నించారు. 'నీకెందుకురా ప్రతీ దాంట్లో వేలు పెట్టడం? అసలు నువ్వెవడివి? తమిళోడివా? తెలుగోడివా, కన్నడోడివా? నీ ఊరు ఏది? నీ కథ ఏంటి? ప్రతీ ఊర్లో, ప్రతీ ఇష్యూలో దూరి జడ్జిమెంట్స్ ఇవ్వడానికి నువ్వేమైనా కలెక్టర్‌వా దేశ ప్రధానివా?ఎక్కడ చూసినా నువ్వే, ఏ విషయం వచ్చినా నువ్వే, నీ బతుక్కి పని లేకపోతే చూసుకో, కానీ అందరి విషయాల్లో దూరి

## అరుణాచలం బాలికపై  గ్యాంగ్ రేప్

**హైదరాబాద్ :** అరుణాచల గిరి ప్రదక్షిణ బాటలో కేవలం ఒక రోజు వ్యవధిలోనే ఇద్దరు యువతులపై ఒకే దండగుల ముఠా అత్యంత అమానుషంగా సామూహిక అత్యాచారానికి పాల్పడింది. మే 30న ఒక వివాహితపై, ఆ మరుసటి రోజు మే 31న మరో 23 ఏళ్ల యువతిపై మారణాయుధాలతో దాడి చేసి, సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. అంతటితో ఆగకుండా బాధితులను నగ్నంగా వీడియోలు తీసి, డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేయడం, నగలు దోచుకోవడం వంటి దారుణాలు భక్తుల భద్రత ఏ స్థాయిలో ఉందో అద్దం పడుతోంది. పోలీసులు ఈ కేసులో ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేసినప్పటికీ, పవిత్ర క్షేత్రంలో ఇలాంటి నేరాలు జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.గడిచిన కొన్నేళ్లుగా అరుణాచలానికి వచ్చే భక్తుల సంఖ్య లక్షల కు చేరింది. ముఖ్యంగా ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. అయితే, దానికి అనుగుణంగా స్థానిక యంత్రాంగం మౌలిక వసతులు కానీ, సీసీటీవీ  కెమెరాల నిఘా కానీ, తగినంత పోలీసు బలగాలను కానీ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 14 కిలోమీటర్ల పొడవైన గిరి ప్రదక్షిణ మార్గంలో కొన్ని ప్రాంతాలు, బైపాస్ రోడ్లు రాత్రి వేళల్లో పూర్తి చీకటి మయంగా మారుతున్నాయి. ఈ అంధకారాన్నే ఆసరాగా చేసుకుని స్థానిక జులాయిలు, గంజాయి ముఠాలు భక్తులను టార్గెట్ చేస్తున్నాయి.అరుణాచలానికి వచ్చే భక్తులలో అత్యధిక శాతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల నుంచే వస్తున్నారు. స్థానిక భాష రాకపోవడం ఇతర రాష్ట్రాల భక్తులకు ఒక పెద్ద శాపంగా మారుతోంది. గిరి ప్రదక్షిణ దారిలో ఆటో డ్రైవర్లు, లాడ్జీల నిర్వాహకులు, చిరువ్యాపారులు భక్తులను నిలువునా దోచుకుంటున్నా ప్రశ్నించే నాథుడు కరువయ్యాడు. భాషా సమస్య వల్ల భక్తులు ఏదైనా ఆపద వస్తే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకాడాల్సి వస్తోంది. ఇతర రాష్ట్రాల యాత్రికుల పట్ల స్థానిక సిబ్బంది చూపే ఉపేక్షా భావం వల్లే నేరస్థులకు మరింత ధైర్యం పెరుగుతోందనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

ప్రభుత్వం అలర్ట్ – సీఎం విజయ్ కఠిన ఆదేశాలు

ఈ అమానుష ఘటనలపై తమిళనాడు వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవడంతో నూతన ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా స్పందించారు. అరుణాచలం ఘటనపై ఉన్నత స్థాయి నివేదిక కోరిన సీఎం, నిందితులపై కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళల రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ.. గిరి ప్రదక్షిణ మార్గమంతటా అదనపు పోలీసు బలగాలతో అవుట్ పోస్టులను, నిరంతర పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.భక్తిభావంతో వచ్చే లక్షలాది మంది యాత్రికుల నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కేవలం పౌర్ణమి రోజుల్లోనే కాకుండా నిరంతరం గిరి ప్రదక్షిణ దారి పొడవునా హై-రిజల్యూషన్ సీసీ కెమెరాలు, రాత్రి వేళల్లో హైమాస్ట్ లైట్లు, నిరంతర రౌండ్-ది-క్లాక్ పోలీసు నిఘా ఉంచితేనే భవిష్యత్తులో ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా అడ్డుకోగలరు.

## ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

**రాజన్న సిరిసిల్ల**  జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళు ,, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు

# "రైతే రాజు.. కానీ ఏ రాజ్యానికి!"









**అకాల వర్షం ధాటికి నీటిపాలైన ఆరుగాలం కష్టం**

**కల్లంలోనే కన్నీటి పర్యంతమైన అన్నదాత**

**కొనుగోలు జాప్యం, గోదాముల కొరతతో పండిన పంటకు రక్షణేది**



**అల్లాదుర్గం జూన్ 04 (ప్రజాజ్యోతి)**దఅల్లాదుర్గం.. నెల రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన లారీల కొరతతో , ధాన్యం తరలించడం లేదని ఆగ్రహించిన రైతులు గురువారం అల్లాదుర్గం ఐబి సమీపంలోని రోడ్డుపై వడ్లు పోసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  కొనుగోలు కేంద్రాల లో తూకం వేసిన, వడ్లతోపాటు తూకం వేయని వడ్లు నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న సంబంధిత అధికారుల అలసత్యం తో పాటు లారీల కొరతతో ధాన్యాన్ని మిల్లులకు తరలించడం లేదని రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షంలో తడిసి ముద్దయిన వరి ధాన్యం రాశుల మధ్య తల పట్టుకుని కూర్చున్న రైతు. "అకాల వర్షానికి కన్నీళ్లే ఎక్కువ కురిసాయి" అన్న వాక్యం యావత్ రైతాంగం ఆవేదనకు అద్దం పడుతోంది. "రైతు లేనిదే రాజ్యం లేదు", "రైతే రాజు" అనే నినాదాలు వేదికల మీద దద్దరిల్లుతుంటాయి. కానీ క్షేత్రస్థాయిలో ఆ రాజు పరిస్థితి మాత్రం దీనంగా మారుతోంది. చేతికొచ్చిన పంట కళ్లముందే వర్షపు నీటిలో నానిపోతుంటే, ఆరుగాలం చెమటోడ్చిన అన్నదాత గుండె తరుక్కుపోతోంది.   యావత్ తెలంగాణ రైతాంగం దుస్థితికి ప్రతిబింబం. వారం రోజుల క్రితమే వరి నూర్పిడి పూర్తిచేసి, కొనుగోలు కేంద్రానికి తరలించేందుకు కల్లంలో రాశులుగా పోసి ఉంచారు. ఎప్పుడు లారీలు వస్తాయా, తూకం వేస్తారా అనిఎదురు చుసిన రైతులకు హఠాత్తుగా కురిసిన అకాల వర్షం రైతుల ఆశలపై నీళ్లు చల్లింది.టార్పాలిన్ కవర్లు కప్పినా భారీ వర్షానికి అవి తట్టుకోలేకపోయాయి. వర్షపు నీరు ధాన్యం గింజల్లోకి చేరడంతో ధాన్యం రంగు మారి, మొలకెత్తే దశకు చేరుకుంది. "వర్షపు ధారలు ధాన్యం గింజల్లో నిండిపోయాయి. ఇక ఈ ధాన్యాన్ని మిల్లర్లు కొనరు. కొన్నా తేమ, రంగు పేరుతో క్వింటాల్‌కు రూ.400 నుండి రూ.700 వరకు కోత పెడ తారు. ఆరు నెలల కష్టం, పెట్టిన పెట్టు బడి మొత్తం బుగ్గి పాలైంది" అంటూ ప్రతి ఏటా ఇదే తంతు. పంట చేతి కొచ్చే సమ యానికి అకాల వర్షా లు, కొనుగోలు కేం ద్రాల్లో జాప్యం, గన్నీ సంచు ల కొరత, గోదాముల సౌకర్యం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారుతోంది. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 48 గంటల్లో మిల్లులకు తరలించాలనే నిబంధన కాగితాలకే పరిమితమైంది. కొన్నిచోట్ల 15 రోజులైనా లారీలు రాని పరిస్థితి. దీంతో ఆరుబయటే ఉన్న ధాన్యం వర్షాలకు తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు."రైతు రాజు అనే నినాదాలు ప్రసంగాలకే పరిమితం. క్షేత్రస్థాయిలో రైతుకు రక్షణ ఎక్కడ? పండించిన పంటను భద్రంగా కొనుగోలు చేసే వ్యవస్థ ఎక్కడ? పంట చేతికి వచ్చే వరకే రైతు అవసరం. ఆ తర్వాత అధికారులకు, పాలకులకు పట్టదు" అని రైతు సంఘం నాయకుడు మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దుస్థితిపై రైతు సంఘాలు, ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. యుద్ధప్రాతిపదికన తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. వర్షానికి తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని సైతం కోతలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.   నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.25 వేల చొప్పున ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి.  ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద టార్పాలిన్లు, తాత్కాలిక షెడ్లు, గోదాములు ఏర్పాటు చేయాలి.  ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో మిల్లులకు తరలించేలా కఠిన చర్యలు తీసుకోవాలి.  నుగోలు జాప్యానికి కారణమైన అధికారులు, మిల్లర్లపై చర్యలుతీసుకోవాలి.

"అకాల వర్షానికి కన్నీళ్లే ఎక్కువ కురిసాయి" అని ఒక రైతు ఆవేదన కాదు. ఇది యావత్ రైతాంగం ఆక్రందన. "రైతే రాజు" అనే మాటను నిజం చేయాలంటే, ముందుగా చేతికొచ్చిన పంటకు భరోసా ఇవ్వాలి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర, సకాలంలో కొనుగోలు, సరైన నిల్వ సౌకర్యం కల్పించినప్పుడే ఆ రాజు నిజమైన రాజు అవుతాడు. లేదంటే "రైతే రాజు.. కానీ ఏ రాజ్యానికి!" అనే ప్రశ్న ఎప్పటికీ అలాగే మిగిలిపోతుంది.వేల క్వింటాళ్ల ధాన్యం తడిసిపోయింది. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలింపులో తీవ్ర జాప్యం  "పెట్టుబడి తెచ్చే మార్గం లేదు, చేసిన అప్పులు ఎలా తీర్చాలి?"ఈ విషయం తెలుసుకొని  సి ఐ రేణుక, ఎస్ఐ శంకర్ , ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి లు రైతులు ధర్నా చేస్తున్న ప్రదేశానికి చేరుకొని వారికి శాంతింప చేసేందుకు ప్రయత్నం చేశారు. ధాన్యాన్ని తరలించేదాకా రోడ్డుపై బైఠాస్తామని మొండికేయడంతో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామని వారు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

## నారాయణపేట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

**నారాయణపేట** మక్తల్ నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతి ముఖ్యమంత్రి  ఎ. రేవంత్ రెడ్డి  క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, ప్లాన్ మ్యాప్స్‌ను పరిశీలించి,  అధికారులను వివరాలు అడిగి తెలుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టుల పనులను పరిశీలించడానికి ఈరోజు బెంగుళూరు నుంచి నేరుగా నారాయణపేట జిల్లా మక్తల్ చేరుకున్న ముఖ్యమంత్రి  మొదటగా మక్తల్ ?

నారాయణపేట ? కొడంగల్ ఎత్తిపోతల పథకంపై జరుగుతున్న పనులను వివరించే ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు.  మక్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఎత్తిపోతల ప్రాజెక్టు ప్యాకేజీ –1 సైట్ వద్దకు చేరుకుని అక్కడ పనులను పరిశీలించారు. ప్యాకేజీ –1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత మేరకు పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి  వెంట మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తో పాటు కర్నాటక మాజీ మంత్రి ఎన్ఎస్ బోసెరాజు,  ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.